క్లుప్తంగా

సాగర్‌లో ఆగిన ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



స్వాగతం పలుకుతున్న రెవెన్యూ, పర్యాటక సంస్థ అధికారులు

నాగార్జునసాగర్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఓ పుస్తకావిష్కరణకు వెళ్లి వస్తున్న తెలంగాణ ఎమ్మెల్సీ కవి, గాయకుడు గోరటి వెంకన్న గురువారం స్థానిక విజయవిహార్‌లో కొద్దిసేపు ఆగారు. కుటుంబ సమేతంగా వెళ్లి వస్తున్న ఆయనకు పెద్దవూర రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దండ శ్రీనివాసరెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్‌కుమార్‌లు పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. కాసేపు సెదతీరుతూ తన పాటలతో అలరించారు.

చంద్రతేజకు నివాళి

హాలియా : అనుముల మండలంలోని పంగవానికుంట తండాకి చెందిన బేగంపేట డీసీపీ మెగావత్ వెంకటేశ్వర్లు కుమారుడు చంద్రతేజ ప్రథమ వర్ధంతి గురువారం పంగవానికుంట తండాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మెగావత్ చంద్రతేజ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిన్న బిక్షం యాదవ్, పెద్దిరాజు యాదవ్, రమణరాజు, బాబురావునాయక్, రాంబాబు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

హాలియా: తిరుమలగిరి (సాగర్) మండలంలోని రంగుండ్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో తిరుమలగిరి (సాగర్) మండల పోలీసులు దాడి చేసి ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వీర శేఖర్ వివరాలు వెల్లడించారు. మండలంలోని రంగుండ్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడి చేసి ఆంగోతు తానోజీ, రమావత్ చంటి, రమావత్ సైదాలను అరెస్ట్ చేయగా మరో నలుగురు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తుల నుంచి రూ.3240, 3 మోబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నేడు నెల్లికల్‌లో వైద్యశిబిరం

హాలియా : నాట్కో ట్రస్ట్, ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రి సంయుక్తంగా తిరుమలగిరి(సాగర్) మండలంలోని నెల్లికల్‌లో నిర్వహించే గర్భకోశ, రొమ్ము క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థ సభ్యులు జీఎల్ఎన్ రావు, సూర్యనారాయణ గురువారం ప్రకటనలో తెఎలిపారు. ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



మిర్యాలగూడ : నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



హాలియా : నాయుడుపాలెంలో నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



మిర్యాలగూడ అర్బన్ : నివాళులర్పిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ : భారత స్వాతంత్ర ఉద్యమకారుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతాజీ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ నేతాజీ ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకం

హాలియా : దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను గురువారం అనుముల మండలంలోని నాయుడుపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్ఐ సోమశంకర్, ధర్మారావు, సతీష్, పెద్ద నర్సింహా, ఎర్రయ్య యాదవ్, నర్సింహ, దేవిక, కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ కార్యాలయంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ పరంగి రాము సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు నేటి యువత పోరాడాల్సిన పరిస్థితుల వస్తున్నాయన్నారు. సమ సమాజ స్థాపనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పరంగి శాంతి కుమారి, పర్సనబోయిన హేమలత, సీతమ్మ, ఎండి.జలీల్, జావిద్, వెంకటేశ్వర్లు, విజయ్, వెంకన్న, సుమన్, నాగరాజు, శివకుమార్, బిక్షమయ్య, లక్ష్మణ్, ప్రకాష్, లింగయ్య, భాసు పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి, అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపనక అధ్యక్షుడు ఎండీ మునీర్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పరాక్రమ్ దివస్

దేవరకొండ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ పట్టణంలో పరాక్రమ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భవిత కళాశాలలో ఈ సందర్భంగా విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి భరతమాత సంకెళ్లను తెంచి స్వాతంత్ర్యం సాధించిన చిరస్మరణీయుడు చంద్రబోస్ అ న్నారు. అంతకుముందు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గోపిచంద్, సంతోష్, ప్రేమ్, ప్రవీణ్, భాను పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



వేములపల్లి పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేములపల్లి : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. సిబ్బంది రికార్డులను, స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి వైద్యుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అన్నిరకాల సదుపాయాలను అందించేందుకు పభుత్వం కృషి చేస్తుందని, అందుకు అనుగుణంగా వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ఎవరైన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, సకాలంలో వైద్యం అందించాలన్నారు. గర్భిణులకు సంబంధించి హైరిస్క్ కేసులను జాగ్రత్తగా చూడాలని, అవసరమైతే ఏరియా ఆస్పత్రికి పంపించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, వైద్య అధికారి సుచరిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీవీ నాయక్

పెద్దవూర: విద్యా క్యాలెండర్ ప్రకారం సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి ఏప్రిల్‌లో జరగనున్న ఎస్‌ఏ–2కు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఏసీఎంఓ) డీ.వీ. నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, విద్యార్థుల ప్రొగ్రెస్ రిపోర్టును పరిశీలించి మాట్లాడారు. పదో తరగతిలో 9జీపీఏ పైగా సాధిస్తే ఉచితంగా ప్రభుత్వం కా ర్పొరేట్ కళాశాలల్లో చదువుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం ధీరావత్ బాలోజీ, ఉపాధ్యాయులు కూన్‌రెడ్డి రాంరెడ్డి, షబ్బీర్, శ్రీనునాయక్, సురేందర్, డి.సైదులు, సంధ్య, షాహిన్‌బేగం, డి.రామయ్య, శాంతి, జ్యోతి, సైదులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బాలునాయక్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో రూ.30కోట్లతో చేపట్టనున్న పనులకు పట్టణంలోని 20వ వార్డులో బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ దేవరకొండ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఇప్పటికే ఆయా కాలనీల్లో సీసీ రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు చేపట్టినట్లు తెలిపారు.మున్సిపాల్టీని జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పలు కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, రహత్‌అలీ, నల్లగాసు జాన్‌యాదవ్, కౌన్సిలర్లు కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, వెంకటేష్‌గౌడ్, వడ్త్య దేవేందర్, రయిస్, జయప్రకాష్,సైదులు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నిరుద్యోగ కళాకారులు

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాటుపడిన నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు కళాకారులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా కళాకారుడు నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులను సైతం ఆదుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 10న మిర్యాలగూడలో జిల్లా స్థాయి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నందున ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు, కలకొండ శ్రీను, అబ్రహం, రెమడాల శ్రీనివాస్, అంకెపాక కోటేష్, కందుకూరి సుదర్శన్, సైదులు, వేణు, పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు : అదనపు కలెక్టర్

పెద్దవూర : నేటి సమాజంలో చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలతో లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం రాత్రి పెద్దవూరలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆయన రాత్రి బస చేశారు. అంతకుముందు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, మెనూ వివరాలను పరిశీలించారు. నూతన మెనూ అమలు, బోధన, టెస్ట్, ఇంటర్మీడియట్ స్టడీ అవర్స్ నిర్వహణపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సూచించారు. సమస్యలు ఏవైనా ఉంటే తనకు వ్యక్తిగతంగా కూడా విన్నవించొచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే నిద్రించారు. కార్యక్రమంలో డీటీడీఓ ఎస్పీ రాజ్‌కుమార్, తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ సుధీర్ కుమార్, ప్రిన్సిపాల్ మంగ్తానాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుంది



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని నాట్కోఫార్మ వైస్ ప్రెసిడెంట్ పటేల్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల క్రీడా పోటీలు ప్రారంభం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి, క్రీడా కాగాడా వెలిగించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో ఏకాగ్రతతో పాటు పోటీతత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులంతా ఒకే చోట చేరి ఆడటంతో, క్రీడా మెలకువలను ఒకరి నుంచి మరోకరు తెలుసుకునేందుకు ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినులు నృత్యం చేస్తూ ఆహుతులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య, డా.శ్రీనివాస్, కన్వీనర్ డా.నిరంజన్, అస్సార్, కళాశాల పిజికల్ డైరెక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద బొల్లార్డ్‌లు ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ నర్సింహులు

పెద్దఅడిశర్లపల్లి : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ,ప్రమాదాలు జరిగినప్పుడు విధిగా సహకారం అందించి ప్రాణాలు కాపాడాలని గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు అన్నారు. గురువారం మండలంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై అంగడిపేట ఎక్స్ రోడ్డు, చిల్కమర్రి స్టేజీ, కోనమేకలవారిగూడెం స్టేజీ వద్ద ప్రమాదాల నివారణకు బొల్లార్డ్‌లు ఏర్పాటు ఏర్పాటు చేశారు. వాహనదారులు వాహన పత్రాలు, లైసెన్స్, ఆర్సీ తదితర ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని అన్నారు.

వెంచర్ల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి



అక్రమ వెంచర్లను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ

మిర్యాలగూడ : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతితో వెంచర్లను వేయాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి(డీఎల్‌పీఓ) రాఘవరావు అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని సర్వేనంబర్ 714, 735లలో కొందరు అక్రమంగా వెంచర్లు వేస్తున్నారని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు స్థానికులు ఫిర్యాదు చేయడంతో సబ్ కలెక్టర్ రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అందులో భాగంగానే బుధవారం ఆయా సర్వే నెంబర్లను పరిశీలించి ప్లాట్లలో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించినట్లు తెలిపారు. జాయింట్ సర్వే కోసం రెవెన్యూ సిబ్బంది ప్రజాపాలనలో ఉండడం వల్ల సర్వే చేయలేదన్నారు. మరో రోజు నిర్ణయించుకొని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేస్తామన్నారు. అది ప్రభుత్వ భూమి అని రికార్డులో తేలిందని, దాన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్లాట్లుగా అనుమతించబోమన్నారు. ఆయన వెంట దామరచర్ల పంచాయతీ కార్యదర్శి వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ నేతలు

మిర్యాలగూడ అర్బన్ : ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే సమస్యలన్ని పరిష్కరిస్తానని పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం పట్టణంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎమ్మెల్సీ నిర్వాకం వల్లే 317 జీయో వచ్చిందని దీంతో వేతనాల్లో ఆలస్యం జరిగిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ, తమ కృషితోనే నేడు స్పౌజ్ బదిలీలు ప్రారంభమయ్యాయని, భాషా పండితులకు, పీఈటీలకు అప్‌గ్రేడేషన్ జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు మైనంపాటి శ్రవణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టీజీయూఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం

మిర్యాలగూడ : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రజుమంలో ఎంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కెతావత్ గోవింద్‌నాయక్, మోతిలాల్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, భగ్గులాల్, రఘు నాయక్, రాజు, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

బాలికా విద్యకు అధిక ప్రాధాన్యం

గుర్రంపోడు : బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో భేటీ బచావో–భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. బాలికలతో ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల అనర్థాలు, బాలికా విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, సూపర్‌వైజర్ ప్రమీల, టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

ఆందోళన వద్దు.. అర్హులందరికీ పథకాలు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- కొనసాగుతున్న గ్రామసభలు



మిర్యాలగూడ : గూడూరులో గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



చింతపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్



వేములపల్లి : శెట్టిపాలెం గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



హాలియా : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి

మిర్యాలగూడ : ప్రజలు ఎవరూ ఆందోళన చెందొద్దని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభ నిర్వహించగా కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో అర్హుల జాబితా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. జాబితాలో పేర్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి పథకాలను వర్తింపజేస్తామని తెలిపారు.

నిరంతర ప్రక్రియ

అడవిదేవులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండలంలోని అడవిదేవులపల్లి, బాల్నేపల్లి గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మోపిన్‌బిన్ అహ్మద్, ఆర్ఐ శ్యాం, నాయకులు తదితరులున్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

డిండి : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఆందోళనొద్దని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయ్ ప్రజలకు సూచించారు. గురువారం మండల కేంద్రంతో పాటు బొల్లనపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాలంభన కోసం ఆత్మీయ భరోసా తీసుకొస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానికంగా రూ.20 లక్షలు ఖర్చు చేసి నిర్మించే సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, యూత్ మండలాధ్యక్షుడు సాయికుమార్, రాంకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందిస్తాం

చింతపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వింజమూరు, కుర్మేడు,గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

హరిజనపురం గ్రామ సభలో గందరగోళం

హరిజన పురం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభ గందరగోళానికి దారి తీసింది. గ్రామసభలో అధికారులు మాట్లాడుతుండగా గ్రామస్తులు అడ్డుకొని సర్వే సరైన పద్ధతిలో చేయకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించి అధికారులు సర్వే నిర్వహించారని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలోని కుటుంబ సర్వేను చేయాల్సిన అధికారులు కాకుండా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు సర్వే చేయడంతో గ్రామంలోని తమకు సానుకూలంగా ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారులు తిరిగి సర్వే నిర్వహించి గ్రామసభ నిర్వహించాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు.

మిర్యాలగూడ టౌన్ : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆదోళన చెందొద్దని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. గురువారం పట్టణంలోని 25వ వార్డు నుంచి 36వ వార్డు వరకు వార్డు సభలు నిర్వహించారు. అదే విధంగా స్థానిక గాంధీపార్క్‌లో జరిగిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు గురువారం నిర్వహించిన వార్డు సభల్లో 1222 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు.

అధికారులను నిలదీసిన గ్రామస్తులు

వేములపల్లి : ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టనున్న నాలుగు పథకాల అమలు కోసం లబ్ధిదారుల గుర్తింపు కోసం గురువారం మండలంలోని శెట్టిపాలెం, సల్కునూరు, కామేపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. కాగా శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అర్హుల జాబితా ప్రకటించగా తమ పేర్లు రాలేదంటూ పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు కల్పించుకోవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య కొంత వాగ్వాదం జరిగింది. వెంటనే ఎస్ఐ వెంకటేశ్వర్లు ఇరు పార్టీ నాయకులకు, గ్రామస్తులకు సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ శారదాదేవి, ఎంపీఓ లలిత, ఏఓ కిశోర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

హాలియా : సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమానరేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు, 11వ వార్డు, 12వ వార్డులో వార్డు సభలు నిర్వహించారు. పట్టణంలోని 12వ వార్డులో జరిగిన వార్డు సభలో వారు పాల్గొని మాట్లాడారు. అదే విధంగా అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, కొట్టాల, నాయుడు పాలెం, కొరివేనిగూడెం, హజారిగూడెం, మాదారిగడెం, పేరూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : గుర్రంపోడు, ముల్కలపల్లి, జిన్నాయిచింత, పాశంవారిగూడెం, మొసంగి, వెంకటాపురం(ఎస్),తానేదార్‌పల్లి, నడికూడ గ్రామాల్లో గురువారం గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి. వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ మంజుల, పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని గ్రామాల్లో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు గురువారం మూడో రోజు కొనసాగాయి. మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని గ్రామస్తులు అధికారులను నిలదీయడంతో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు లిస్ట్‌లో పేరు లేని వారు దరఖాస్తులు చేసుకోవాలని అర్హులకు అందేలా చూస్తామని నచ్చజెప్పి గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని బెజ్జికల్ గ్రామంలో భూములు, ఆస్తులు ఉన్నావారికే రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలకు లిస్ట్‌లో పేర్లు వచ్చాయని, అసలైన అర్హులకు రేషన్‌కార్డులు అందజేయాలని గ్రామానికి చెందిన వంగాల విజయ్ బెజ్జికల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. పోలీసులు, పంచాయతీ కార్యదర్శి లిస్ట్‌లో ఉన్న పేర్లను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్ర్యక్రమంలో త్రిపురారం మండల ప్రత్యేక అధికారి లీలా, తహసీల్దార్ ప్రమీలా, ఎంపీడీఓ విజయ కుమారి, వ్యవసాయాధికారి పార్వతీ చౌహన్, ఎంఈఓ రవి నాయక్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలో గురువారం చిన్నఅడిశర్లపల్లి, చింతకుంట్ల, గౌరికుంటతండ, జానిగానితండ, గన్యానాయక్‌తండ, చింతచెట్టుతండాలలో నిర్వహించిన గ్రామ సభలో రసాభాసగా మారాయి. చింతకుంట్ల, గౌరికుంటతండా గ్రామపంచాయతీలలో అధికారులను ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. ఇటీవల రేషన్‌కార్డుల కోసం, కుల గణన సర్వే నిర్వహించారని, ఆ సర్వేలో ఇంటింటికి వెళ్లి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేశారని, తీరా చూస్తే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలలో వాస్తవమైన లబ్ధిదారు పేర్లు లేవని, కేలం అధికార పార్టీకి చెందిన వారి పేర్లు మాత్రమే ఉన్నాయని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకొని ప్రజలను సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మూడో రోజు రేషన్ కార్డుల కోసం 185, ఇందిరమ్మ ఇళ్ల కోసం 190, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 96 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు.

అర్హులకు పథకాలు అందేలా కృషి

పెద్దఅడిశర్లపల్లి : అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి పథకాలు అందేలా కృషి చేస్తామని డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం గుడిపల్లి మండలంలోని భీమనపల్లి , ఘనిపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పెద్దఅడిశర్లపల్లి ఉమ్మడి మండలంలో గత 3 రోజులుగా జరిగిన గ్రామ సభల్లో 2697 మంది ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు 980, రేషన్‌కార్డులకు 1124, రైతు భరోసాకు 195,ఆత్మీయ భరోసాకు 398 దరఖాస్తులు వచ్చినట్లు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, మధుహాసినిలు, ఎంఈఓలు వెంకటయ్య, శ్రీనివాస్‌లు, ఏఓ పాండు, ఏఈ చంద్రశేఖర్, ఏపీఓ శ్రీనివాస్ తదితరులున్నారు.